సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 154 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 25 అక్టోబర్ 2025 | పేజీలు : 4



## పోలీసుల త్యాగాలు వృథాకావు

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

4 లో

# గురుకులంలో దారుణం..

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని డాక్టర్ పి.వి. రంగారావు బాలికల గురుకుల విద్యాలయంలో శుక్రవారం దారుణం జరిగింది. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని వనం శ్రీవర్షిత (15) హాస్టల్‌లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

- మన చౌరాస్తా, హనుమకొండ







- ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య
- కన్నీమున్నీరైన తల్లిదండ్రులు, విద్యార్థులు
- హనుకొండ జిల్లా వంగరలో ఘటన

2

## నిట్‌లో ఘనంగా టెక్నోజియన్–2025

- తరలివచ్చిన వేలాది మంది విద్యార్థులు.. కలకలలాడిన నిట్



4 లో




3 లో

## స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం

- బీఆర్ఎస్‌వి చౌకబారు ఆరోపణలు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## సీసీఐ కేంద్రాల్లోనే పత్తి అమ్మాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



3 లో

# గురుకులంలో దారుణం

- ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య
- కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు, విద్యార్థులు
- హనుకొండ జిల్లా వంగరలో ఘటన





**హనుమకొండ, మన చౌరాస్తా :**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని డాక్టర్ పి.వి. రంగారావు బాలికల గురుకుల విద్యాలయంలో శుక్రవారం ఉదయం దారుణం జరిగింది. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని వనం శ్రీవర్షిత (15) హాస్టల్‌లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

## ప్రతిభావంతురాలు

వనం శ్రీవర్షిత కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వనం తిరుపతి, మమతల కుమార్తె. 6వ తరగతి నుంచే వంగర గురుకుల పాఠశాలలో చదువుకుంటూ చదువులో, ఆటల్లోనూ ప్రతిభ కనబరిచింది. గురుకులలో ఉన్నత స్థాయి విద్యార్థినిగా పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం స్కూల్ లీడర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది.

## జ్వరంతో ఇంటికి వెళ్లి..

ఇటీవల పది రోజుల కింద శ్రీవర్షితకు జ్వరం రావడంతో తల్లిదండ్రులు ఇంటికి తీసుకువెళ్లారు. ఆరోగ్యం బాగుపడడంతో గురువారం తిరిగి పాఠశాలలో చేర్పించారు. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులతో మాట్లాడేందుకు వర్షిత కోరగా ఉపాధ్యాయులు ఫోన్ ద్వారా మాట్లాడే అవకాశం కల్పించారు. ఆ తరువాత పాఠశాల ప్రార్థన కార్యక్రమం ముగిసిన తర్వాత విద్యార్థుల హాజరు నమోదు చేసే ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌లో ఆమె హాజరు నమోదు కాకపోవడంతో ఉపాధ్యాయులు తోటి విద్యార్థులను ఆమెను పిలిచి రావాలని పంపారు.

## డార్మిటరీలో విషాదం

తోటి విద్యార్థులు హాస్టల్ డార్మిటరీకి వెళ్లగా శ్రీవర్షిత ఫ్యాన్‌కు ఆనుకొని ఉన్న రైలింగ్‌కు చున్నీతో ఉరివేసుకొని కనిపించింది. ఇది గమనించిన విద్యార్థులు ఆందోళనకు గురై ఉపాధ్యాయుల వద్దకు పరుగెత్తి వెళ్లారు. వెంటనే పాఠశాల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

## దర్యాప్తు ప్రారంభం

సంఘటనపై సమాచారం అందుకున్న వెంటనే భీమదేవరపల్లి పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హనుమకొండ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

## ఆత్మహత్యపై ప్రశ్నలెన్నో..?

పాఠశాలలో చదువులో అగ్రగామిగా, స్కూల్ లీడర్‌గా ఉన్న విద్యార్థిని వర్షిత ఆత్మహత్యకు పాల్పడటం పలు అనుమానాలకు దారి తీస్తోంది. కుటుంబ సభ్యులు, తోటి విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. ఆమెకు ఎవరైనా ఒత్తిడి తెచ్చారా? లేదా వ్యక్తిగత కారణాల వలన ఇలాంటి నిర్ణయం తీసుకుందా? అన్న అంశాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## గ్రామంలో విషాద వాతావరణం

వనం కుటుంబం నివసించే రాంపూర్ గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. బిడ్డ చదువులో ప్రతిభావంతురాలు, అందరితో మమేకంగా ఉండే స్వభావం కలిగినదని చెబుతున్న గ్రామస్థులు, ఆమె ఆత్మహత్య వార్తతో కన్నీటి పర్యంతమయ్యారు.



# టైంకు తినాలి.. టైంకు చదవాలి

- సమయాన్ని వృథా చేసుకోవద్దు
- పరీక్షలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులు సమయాన్ని వృథా చేయొద్దని, టైంకు తినాలి.. టైంకు చదవాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా సూచించారు. జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా స్టాఫ్ రూమ్ కి వెళ్లి టీచర్ల అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను చూసి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం టెన్త్ క్లాస్ తరగతిలోకి వెళ్లి విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడారు. సిలబస్ ఎంతవరకు అయింది.. ఎలా ప్రిపేర్ అవుతున్నారు.. రోజుకి ఎన్ని గంటలు కష్టపడుతున్నారు.. స్టడీ అవర్ లో ఏం చదువుతున్నారు.. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా తదితర వివరాలను ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌ను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలకు ప్రత్యేక కార్యాచరణ పెట్టుకొని ఇప్పటి నుంచే ప్రిపేర్ అవ్వాలని సూచించారు. ఒక్క రోజు సమయం వృథా చేయకూడదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు అమ్మాలి

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి నర్సింహులు (శివకుమార్), మండల తహసీల్దార్ రవీందర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రఘురామకృష్ణ, ఏపీఎం నాగేశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిషోర్, ఇతర అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# జనగామ మార్కెట్‌లో లక్ష్మీ పూజ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో దీపావళి ముహూర్తంలో భాగంగా వేద పండితుచే లక్ష్మీ పూజలు నిర్వహించారు. దీపావళి సందర్భంగా అనవాయితీలో భాగంగా ఈ నిర్వహించినట్టు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీహెచ్.రాజారెడ్డి, ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు (శివ), డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్, నామాల శ్రీనివాస్, నాగబండి రవీందర్, తోటకూరి రమేష్ యాదవ్, బొట్ల నర్సింహారావు, ఎండీ బాష్మియా, బంధ కుమార్, పర్ష సిద్దేశ్, వ్యాపారులు పజ్జూరి జయహరి, కనుగంటి ముత్తయ్య, మాశెట్టి వెంకన్న, మాశెట్టి అశోక్, బచ్చు రమేష్, గాదె శ్రీనివాస్, యంసని శ్రీనివాస్, ద్వారక బజాజ్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నాయకులు కరుణాకర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు చందు నాయక్, బీర్రయ్య, దాడువాయి మధు, హమాలీ సంఘం నాయకులు రాజు, వీరస్వామి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# యూనియన్ బ్యాంక్ సేవలు ప్రారంభం

**జనగామ, మన చౌరాస్తా :** కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ సేవలను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకు సేవలను కలెక్టరేట్ దగ్గరగా ప్రారంభించినందుకు బ్యాంకు వారిని అభినందించారు. ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటాయని అన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా బ్యాంకులు యాక్టివ్ గా పాల్గొనాలని అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కర్ రావు మాట్లాడుతూ బ్యాంకు సేవలను మరింతగా జనగామ ప్రజలకి అందిస్తామని తెలిపారు. రీజినల్ మేనేజర్ కమలాకర్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులకు మరిన్ని సేవలను అందిస్తామని అన్నారు. ఏజీఎం శ్రీరామ్, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.



# స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధే నా లక్ష్యం

- బీఆర్ఎస్ నేతలవి చౌకబారు విమర్శలు
- కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని నాశనం చేసింది
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చెందిన మొదటి 10 నియోజకవర్గాల్లో ఒకటిగా నిలబెడుతానని, ఘన్‌పూర్ అభివృద్ధే నా లక్ష్యమని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఘన్పూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం మాట్లాడారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గా న్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా పని చేస్తున్నాని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 5566.15 కిలోమీటర్ల ఆర్ అండ్ బి హ్యామ్ రోడ్ల అభి వృద్ధికి రూ.10,547.38 కోట్లు మంజూరు చేసిందని అందులో మొదటి విడతలోనే స్టేషన్ ఘనపూర్ నియో జకవర్గ పరిధిలో 8 రోడ్లు 91.55 కిలోమీటర్లకు రూ. 171.82 కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. నియోజకవర్గంలోని 7మండలాలలో 23 పంచాయతీ రాజ్ హ్యామ్ రోడ్లు 141.11కిలోమీటర్లకు రూ.140 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటితో పాటు గిరిజన శాఖ నుండి నియోజకవర్గంలోని 13రోడ్లకు 20కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గత 15ఏళ్ళు చేతకాని దద్దమ్మల చేతిలో చాలా నష్టపోయిందని ఆరోపించారు. జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి సాధ్యమైనంత వరకు పూడ్చే ప్రయత్నం చేస్తున్నాని అన్నారు. పసలేని, పనికిరాని వాళ్ళు చేసే విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం కూడా లేదని విమర్శిం చారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను నాశనం చేసిందని, ముందు వాళ్ల కుటుంబాన్ని చక్కదిద్దుకో వాలని సూచించారు. వాళ్ల విమర్శలకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదని స్పష్టం చేశారు. కొండా సురేఖ సమస్య సమసిపోయిందని ఇప్పుడు దానిపై మాట్లాడడానికి ఏమి లేదని అన్నారు. 30ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఏనాడూ రౌడీయిజం చేయలే దని, భూ కబ్జాలకు చేయలేదు, అవినీతికి పాల్పడలేదని, అభివృద్ధిలో నాతో పోటీ పడలేకనే నాపై విమర్శలు చే స్తారని ఆరోపించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్‌పర్సన్ శిరీషా లావణ్య రెడ్డి, కాంగ్రెస్ నేతలు లింగాజీ, లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, నూకల ఐలయ్య పాల్గొన్నారు.



# రైతులు సీసీఐ కేంద్రాల్లోనే పత్తిని అమ్మండి


## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జనగామ మండలం ఓబుల కేశవపూర్‌లో శ్రీ వేంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్‌లో కాటన్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 202526 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 8,110గా నిర్ణయించిందని, 8 నుండి 12 శాతం వరకు తేమ శాతం ఒక్కో శాతం పెరిగిన మేరకు, ధర కూడా ఒక శాతం తగ్గుతుందన్నారు. 12 కంటే కంటే ఎక్కువ తేమ శాతం ఉన్న పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయరని, రైతులందరు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఇంటి దగ్గరే పత్తిని ఆరబెట్టుకొని సరైన తేమ శాతం తీసుకొచ్చి మద్దతు ధర పొందగలన్నారు. ఈ సారి రైతుల సౌకర్యార్థం, పత్తి కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్ విధానం ఉందని, పత్తి రైతులందరూ కచ్చితంగా ముందస్తుగా కపాస్ కిసాన్ అప్ ద్వారా జిన్నింగ్ మిల్లు ఎంపిక చేసుకొని, స్లాట్ బుక్ చేసుకొని, ఆ బుకింగ్ చేసుకున్న తేదీ ప్రకారం, సరైన తేమ శాతంతో తీసుకువచ్చి, తమ పత్తిని అమ్ముకొని, కనీస మద్దతు ధర పొందాలన్నారు. స్లాట్ బుక్ చేసుకునే విధానం వల్ల రైతులు జిన్నింగ్ మిల్లుల వద్ద రోజుల తరబడి వెయిట్ చూసే అవసరం ఉండదని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ నందు ఏమైనా సందేహాలు ఉంటే మీ సమీప వ్యవసాయ మార్కెట్ కమిటీలో లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదిం చాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో అన్ని జాగ్రత్త చర్యలు తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, మార్కెట్ కమిటీ మెంబర్స్, సీసీఐ అధికారులు నర్సి రెడ్డి, జిన్నింగ్ మిల్ యాజమాన్యం తదిత రులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ గుడిలో కార్తీక పూజలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ శ్రీరేణుక ఎల్లమ్మ గుడిలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 20 వరకు ముప్పై రోజులపాటు దేవాలయంలో ఉదయం సాయంత్రం 108 శివలింగాకార దీపాలతో పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ మాసంలో శివనామస్మరణ, దీపారాధన, నది స్నానం ఉదయం లేచి చల్ల నీటితో స్నానాలు చేయడం నియమాలు పాటిస్తే ఆధ్యాత్మిక శాస్త్రీయ ఆరోగ్య ప్రయోజనాలతో శరీరం ఉత్సాహంగా ఉంటుందని, ఉసిరి చెట్టు కింద భోజనాలు, దానధర్మాలు చేయడం వల్ల కుటుంబ కలహాలు చీడపీడల బాధ తొలగి సుఖశాంతులు కలుగుతాయన్నారు. కార్య క్రమంలో భక్తులు దూడల రమేష్ శోభారాణి, లగిశెట్టి పద్మావతి, తూముకుంట్ల వెంకట నరసింహారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, అయిత జయరాములు, గట్టు భిక్షపతి, వాణి, దోసపాటి శ్రీలక్ష్మి, తూముకుం ట్ల విజయ, స్వాతి, సరళ, ఆలేటి పద్మ, గట్టు విజయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# పీఎచ్‌సీని సందర్శించిన డబ్ల్యూహెచ్‌ఓ టీబీ సలహాదారు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్‌ఓ) క్షయవ్యాధి సలహాదారు డా. బ్లెస్సీ శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలపై వివరాలు తెలుసుకు న్నారు. ల్యాబ్‌లో జరుగుతున్న తేమడ పరీక్షలను పరిశీలించి, ఆరోగ్య కేంద్ర పరిధిలోని క్షయవ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవలు, మందుల సరఫరా, సిబ్బంది పర్యవేక్షణపై సమగ్రంగా సమీక్షించారు. కార్యక్ర మంలో వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి, టీబీ నోడల్ పర్సన్ రాజయ్య, ల్యాబ్ ఇంచార్జ్ సురేందర్, సిబ్బంది మల్లీశ్వరి, జ్యోతి, రత్న భారతి, రాజు, వనజ, స్వరూప, రాజేందర్, రవి, సంపత్, ఆశ పుల్లీ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడి మృతి



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు శుక్రవారం మృతి చెందాడు. గ్రామస్తులు వివరాల ప్రకారం.. బచ్చన్నపేట మండలంలోని బోనకొల్లూరు గ్రామానికి చెందిన యాట నవీన్ (22) వ్యక్తిగత పనులు కోసం చేర్యాల వెళ్లి వస్తుండగా ముస్తాల వద్ద ఈ నెల 20 న సాయంత్రం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చారు. దింతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. మృతుడు అవివాహితుడు కాగా మృతుడికి సోదరుడు శ్రీకాంత్ తల్లి రామలక్ష్మి ఉన్నారు.



# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆర్డీవో

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన టి.సుమ శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం వరంగల్ ఆర్డీవో గా నియమితులైన సుమ గతంలో పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా సేవలు అందించారు.



# పోలీసుల త్యాగాలు వృథాకావు

## ▪ వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ▪ కమిషనరేట్‌లో రక్తదానం శిబిరం

**హనుమకొండ, మన చౌరాస్తా :**

పోలీస్ అమర వీరుల త్యాగాలు వృథా కావని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సీపీ ప్రారంభించారు. ఆర్మూద్ రిజర్వ్, ట్రాఫిక్, స్థానిక పోలీస్ స్టేషన్ల అధ్వర్యంలో రెడ్ క్రాస్ రక్తనిధి సహకారంతో పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని రాణి రుద్రమదేవి ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది యువతకు స్ఫూర్తి కలిగించే రీతిలో ఈ రక్తదాన శిబిరంలో ముందుగా వరంగల్ పోలీస్ కమిషనర్ స్వచ్ఛందంగా రక్తందానం చేశారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్,లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసా రు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో ఉంటారని అన్నారు. కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్ , అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు అనంత య్య, సురేంద్ర, సత్యనారాయణ, నాగయ్య, జాన్ నర్సింహులు, జితేందర్ రెడ్డి, ఆర్ఐలు సతీష్, శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్, స్పర్జన్, రాజ్, హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు డా. విజయ్ చందర్ రెడ్డి, ఇ. వి శ్రీనివాస్ రావు, రమణ రెడ్డితో పాటు పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ కలెక్టర్‌తో ఎంపీ కావ్య భేటీ

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమా లు, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, ప్రత్యేక ప్రాజెక్టల పురోగతిపై కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారదతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి మంజూరైన పలు స్కీములు, ప్రజాప్రయోజన పనులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావే శంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అభివృద్ధి వేగం మరింత పెంచడానికి కేంద్ర నిధులను సమర్ధవంతంగా వినియోగించా లన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్ళను వెంటనే క్లియర్ చేసి ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. జిల్లాలో రహదారులు, నీటి పారుదల, విద్య, ఆరోగ్య విభాగాల్లో ప్రాధాన్యత ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నుండి అదనపు నిధులు కేటాయించేలా ప్రయత్నాలు చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. వరంగల్ అభివృద్ధి విషయంలో వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో తన గళాన్ని వినిపిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఆశిస్తున్న అభి వృద్ధి దిశగా కృషి చేస్తానని ఎంపీ పేర్కొంటూ, వరంగల్‌ను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యం అని తెలిపారు.



# బస్సు ప్రమాద మృతులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

## ▪ తెలంగాణ పౌరులకే వర్తింపు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు అగ్నిప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకి వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు చిన్నటేకూరు సమీపంలో బైకును ఢీకొని అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో సుమారు 20 మంది ప్రయాణికులు మృతి చెందగా, ఇంకొందరు గాయపడినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభు త్వం స్పందించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించిన వివరాల ప్రకారం, మరణించిన తెలంగాణ పౌరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేయ నున్నట్లు తెలిపారు అయితే మంత్రి స్పష్టంగా పేర్కొన్నట్లు, ఈ పరిహారం తెలంగాణ రాష్ట్ర పౌరులకే వర్తిస్తుందని కర్నూలు ప్రమాదంలో మరణించిన వారిలో తెలంగాణకు చెందినవారి వివరాలు నిర్ధారణలో ఉన్నాయని అధికారులు తెలిపారు .ఈ భయానక ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ కూడా సానుభూతి వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు విశాఖపట్నం, కర్నూలు ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వైద్య సహాయం, రవాణా ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అప్రమత్తం చేసింది

# శనగ పంటలను ధ్వంసం



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రాంనగర్ గ్రామపం చాయతీ పరిధిలోని మంగలపల్లి గ్రామంలో రైతు తిప్పారపు వెంకటయ్య సాగుచేసిన శనగ పంటను కొందరు వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. రైతు తిప్పారపు వెంకటయ్య తన స్వంత భూమికి ఆనుకుని ఉన్న దండవేని కోమల, బొల్లి రాజయ్యల రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని శనగ పంటను సాగు చేస్తున్నారు. పంట కాయలు కట్టే దశకు చేరి మరో కొద్ది రోజుల్లో కోతకు సిద్ధమవుతున్నదని వెంకటయ్య తెలిపారు. అయితే గురువారం అర్ధరాత్రి సమయంలో వంగర గ్రామానికి చెందిన కొంకట వెంకటస్వా మి, అతని సోదరుడు వీరస్వామి ఇద్దరు ట్రాక్టర్లు తీసుకుని వచ్చి రోటవేటర్‌తో పంటను పూర్తిగా నాశనం చేశారని బాధితుడు ఆరోపించారు. పంటను ధ్వంసం చేసిన సంఘటనతో రైతు వెంకటయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "మరో వారం రోజుల్లో పంట చేతికొచ్చేది... ఇప్పుడు అన్నీ వృథా అయ్యాయి. దాదాపు లక్ష రూపాయల నష్టం జరిగింది" అని ఆయన వేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రైతు వెంకటయ్య శుక్రవారం వంగర పోలీస్ స్టేషన్లో అధికారికంగా ఫిర్యాదు చేశారు.



# ఘనంగా టెక్నోజియన్-2025

## ▪ తరలివచ్చిన వేలాది మంది విద్యార్థులు
## ▪ కలకలలాడిన నిట్

**వరంగల్, మన చౌరాస్తా :** జాతీయ సాంకేతిక సంస్థ వరంగల్ వార్షిక సాంకేతిక మహోత్సవం శుక్రవారం టెక్నోజియన్-2025 ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థిని, ప్రొఫెసర్ జి. మాధవీలత, సాంకేతిక ప్రధాన కార్యదర్శి డా. యు. వెంకన్న హాజరై మాట్లాడారు. టెక్నోజియాన్ ప్రాముఖ్యతను వివరించారు. డీన్ (స్టూడెంట్ వెల్ఫేర్) డా. కె. కిరణ్ కుమార్ ముఖ్య అతిథిని హృదయపూర్వకంగా ఆహ్వానించి, విద్యార్థులు, అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. ఈ ఏడాది దాదాపు 7000 మంది విద్యార్థులు వివిధ వి ద్యాసంస్థల నుంచి పాల్గొన్నారు. డీన్ (ఫ్యాకల్టీ వెల్ఫేర్) ప్రొఫెసర్ పి. రాధా కృష్ణ టెక్నోజియన్ బృందం చూపిన నిబద్ధత, ప్రొఫెషనలిజాన్ని అభినందించారు. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్, వ్యక్తిగతంగా హాజరుకాలేకపోయినప్పటికీ, వర్చు వల్‌గా పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులను అభి నందించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ జి. మాధవీ లత మాట్లాడుతూ... ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెన ప్రాముఖ్యతను వివరించారు. ఆమె 17 సంవత్సరాల అనుభవాన్ని పంచుకుంటూ, ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చీనాబ్ నది వంతెన రూపకల్పన, నిర్మాణ ప్రయాణం గురించి లోతైన అవగాహన అందించారు. 359 మీటర్ల ఎత్తులో చినాబ్ నది పైన నిర్మాణం చేయడం, జమ్మూశ్రీనగర్ రైల్వే కలను సాకారం చేయడంలో అత్యంత క్లిష్టమైన దశగా నిలిచిందని ఆమె వివరించారు. వంతెన నిర్మాణంలో ఎదురైన సవాళ్లు, ఎత్తు, కొండల ఉబుకు, కఠిన భూభాగం, విభిన్నమైన, అసమాన రాతి నిర్మాణం, సన్నిహిత సంధులు, నదీ ప్రవాహం, తీవ్రమైన వాతావర ణం, అధిక గాలివేగం, భూకంప ప్రభావం వంటి అంశాలను ఆమె విపులంగా వివరించారు. తన ప్రసంగంలో ప్రొఫెసర్ మాధవీలత ఇంజ నీరింగ్ దృఢత, సృజనాత్మకత, సంక్లిష్ట సమ స్యల పరిష్కారంలో సమన్వయ ప్రాముఖ్యతను వివరించారు.

